**111వ అధ్యాయం**

## ١١١ ـ بَابُ أَدَبِ الشُّرْبِ وَاسْتِحْبَابِ التَّنَفُّسِ ثَلاثاً خَارِجَ الإِنَاءِ، وَكَرَاهِيَةِ التَّنَفُّسِ فِي الإِنَاءِ، وَاسْتِحْبَابِ إِدَارَةِ الإِنَاءِ عَلَى الأَيْمَنِ فَالأَيْمَنِ بَعْدَ المُبْتَدِىءِ

## పానీయం సేవించే పద్ధతి : పానీయం సేవించేటప్పుడు చెంబు బయట మూడుసార్లు శ్వాస తీసుకోవటం అభిలషణీయం, చెంబులో శ్వాస వదలటం అవాంఛనీయం, పానీయాల పంపిణీ జరుగుతున్నప్పుడు పంపిణీదారుని తరువాత కుడి వైపు నుంచి ఆరంభించాలి

٧٥٧ ـ عن أنسٍ رضي الله عنه أنَّ رسولَ الله ﷺ كانَ يتنَفَّسُ في الشَّرابِ ثَلاثاً. متفقٌ عليه. يعني: يَتَنَفَّسُ خَارِجَ الإناءِ.

757. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) పానీయాన్ని మూడు శ్వాసల్లో తాగేవారు. (బుఖారీ - ముస్లిం)

అంటే చెంబు వెలుపల శ్వాసతీసుకునే వారని అర్థం.

*(సహీహ్ బుఖారీలోని పానీయాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

పానీయాన్ని మూడు శ్వాసల్లో త్రాగటం అభిలషణీయం. మూడు శ్వాసల్లో అంటే ముందు కొద్దిగా తాగి చెంబు ప్రక్కకు తీసి శ్వాస తీసుకోవాలి. మళ్ళీ కొద్దిగా తాగి చెంబు వెలుపల శ్వాస తీసుకోవాలి. అలాగే మూడవసారి కూడా చేయాలి. ఈ పద్ధతి వల్ల జీర్ణాశయంపై ఒత్తిడి పడకుండా ఉంటుంది. ఇంకా నీళ్ళు తదితర పానీయాలు త్రాగినప్పుడు జంతువుల్లా త్రాగే చెంబుల్లోనే శ్వాస వదలకూడదు. దానివల్ల మనిషి ఆరోగ్యం మీద ఎన్నో దుష్ప్రభావాలు పడవచ్చు.

٧٥٨ ـ وعن ابنِ عباسٍ رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «لا تَشْرَبُوا وَاحِداً كَشُرْبِ البَعِير، وَلكِنِ اشْرَبُوا مَثْنى وَثُلاثَ، وَسَمُّوا إذا أَنْتُمْ شَرِبْتُمْ، وَاحْمَدوا إذا أَنْتُمْ رَفَعْتُمْ» رواه الترمذي وقال: حديث حسن.

758. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు పానీయాన్ని ఒంటె లాగా ఒకే శ్వాసలో త్రాగకండి. అలా గాకుండా రెండు లేక మూడు శ్వాసల్లో త్రాగండి. త్రాగేముందు దేవుని పేరు తీసుకోండి (బిస్మిల్లాహ్ పఠించండి). త్రాగినాక దైవాన్ని స్తుతించండి (అల్‌హమ్దు లిల్లాహ్ అని అనండి).

*(తిర్మిజీ - హసన్)*

*(సుననె తిర్మిజీలోని పానీయాల ప్రకరణం)*

*ఈ హదీసు ఆధారాలు బలహీనంగా ఉన్నాయి. వివరాల కోసం అల్‌బానీ (రహ్మాలై) గారి "తఖ్‌రీజుల్ మిష్కాత్" గ్రంథం చూడండి.*

٧٥٩ ـ وعن أبي قَتَادَةَ رضي الله عنه أن النبيَّ ﷺ نَهى أن يُتَنَفَّس في الإِناء. متفقٌ عليه. يعني: يَتَنَفَّسُ في نَفْسِ الإِناءِ.

759. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) (పానీయం త్రాగేటప్పుడు) చెంబులో శ్వాస తీసుకోవటాన్ని వారించారు.

*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)*

٧٦٠ ـ وعن أنسٍ رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ أُتِيَ بِلَبَنٍ قد شِيبَ بماءٍ، وعَنْ يَمِينِهِ أَعْرَابِيٌّ، وعَنْ يَسارِهِ أبو بكرٍ رضي الله عنه، فَشَرِبَ، ثُمَّ أعْطَى الأَعْرَابِيَّ وقال: «الأَيمَنَ فالأَيمَنَ» متفقٌ عليه. قوله: «شِيبَ» أي: خُلِط.

760. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి నీళ్ళు కలపబడిన పాలు (కానుకగా) వచ్చాయి. ఆ సమయంలో ఆయనకు కుడిప్రక్కన ఓ పల్లెవాసి ఉన్నాడు. ఎడమ ప్రక్కన హజ్రత్ అబూబక్ర్ (రజి) ఉన్నారు. దైవ ప్రవక్త (సల్లం) ఆ పాలలో కొంత త్రాగి మిగిలింది పల్లెవాసికి ఇచ్చారు. ఆ సంద ర్భంగా ఆయన, "ముందు కుడివైపున

ఉన్నవారికి ఇవ్వాలి. ముందు కుడివైపున ఉన్నవారికి ఇవ్వాలి" అని (రెండుసార్లు) అన్నారు. (బుఖారీ - ముస్లిం)

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)*

761. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం)కు ఎవరో ఏదో పానీయం (కానుకగా) సమర్పించుకున్నారు. ఆయన అందులో కొంత త్రాగి వదలిపెట్టారు. ఆ సమయంలో ఆయనకు కుడి ప్రక్కన ఒక బాలుడు కూర్చొని ఉన్నాడు. పెద్ద వాళ్ళంతా ఎడమప్రక్కన ఉన్నారు. దైవ ప్రవక్త (సల్లం) ఆ పిల్లవాడితో, "(బాబూ!) నువ్వు అనుమతిస్తే నేనీ పానీయాన్ని పెద్దలకు ఇస్తాను" అన్నారు. అందుకా బాలుడు, "దైవసాక్షి! దానికి నేను ఒప్పుకోను. మీరిచ్చే ప్రసాదాన్ని నేను ఇతరులకి త్యాగం చేయలేను దైవప్రవక్తా!" అని అన్నాడు. అప్పుడు ఆయన ఆ పానీయ గిన్నెను ఆ బాలుని చేతికే ఇచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

٧٦١ - وعن سهلِ بنِ سعدٍ رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ أُتِيَ بشرابٍ، فَشَرِبَ مِنْهُ وعَنْ يَمِينِهِ غُلامٌ، وعن يَسارِهِ أَشْيَاخٌ، فقال لِلغُلام: «أتَأذَنُ لي أنْ أُعْطِيَ هؤُلاءِ»؟ فقال الغلامُ: لا واللهِ! لا أُوثِرُ بِنَصِيبي مِنكَ أحداً، فَتَلَّهُ رسولُ اللهِ ﷺ في يدِهِ. متفقٌ عليه. قوله: «تَلَّهُ»، أيْ: وَضَعَهُ، وهذا الغُلامُ هو ابنُ عباسٍ رضي الله عنهما.

ఆ బాలుడు హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి).

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ సందర్భంగా షైఖ్ అల్ బానీ (రహ్మాలై) ఇలా రాస్తున్నారు : పూర్వపు ముస్లింలు పానీయ పంపిణీ జరుగుతున్నప్పుడు సమావేశంలోని పెద్దల నుండి ఆరంభించటం సంప్రదాయం (సున్నత్) అని భావించేవారు. అయితే వారి ఈ భావన సరయినది కాదు. అదేవిధంగా పంపిణీదారు తాను ముందుగా సేవించిన తర్వాత తన కుడివైపు నుండి ఆరంభించాలన్న ఇమామ్ నవవీ (రహ్మాలై) అభిప్రాయం కూడా సరయినది కాదు. 'మరి దైవప్రవక్త (సల్లం)

తాను ముందుగా త్రాగిన తర్వాతే పంపిణీ చేశారు కదా!" అన్న సందేహం కలగవచ్చు. వాస్తవం ఏమిటంటే, ఆ పానీయం దైవప్రవక్త (సల్లం) తనకోసం తెప్పించుకున్నారు. కనుక ఆ పానీయాన్ని ముందుగా దైవప్రవక్తే సేవించారు. మిగిలింది అనుచరులకు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా పాఠకులు ఈ గ్రంథంలోనే ఇంతకుముందు వచ్చిన హదీసును గుర్తుచేసుకోవాలి. అందులో దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు పాలు పంపిణీ చేయించినప్పుడు హజ్రత్ అబూ హురైరా (రజి) పంపిణీదారుగా వ్యవహరించారు. అబూ హురైరా (రజి) అప్పుడు తాను పంపిణీదారు అయినందువల్ల అందరికీ పంచిపెట్టిన తరువాత త్రాగారు. ఆయన తర్వాత అందరికన్నా చివర్లో దైవప్రవక్త (సల్లం) మిగిలిన పాలు త్రాగారు. దీనిద్వారా తెలిసేదేమిటంటే సాధారణ పరిస్థితుల్లో ఏదయినా ఆహార పదార్థం పంపిణీ జరిగినప్పుడు కుడివైపునుండి ఆరంభించాలి. పంపిణీదారు ముందుగానే తినేయకూడదు. అలాగే కుడివైపు నుండి మొదలుపెట్టకుండా సమావేశంలోని పెద్దలనుండి మొదలుపెట్టడం కూడా సమంజసం కాదు.